

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పలు కార్యక్రమాలకు శంఖుస్థాపనలు



**ఆత్మకూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్న పలు అభి. వృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలను అందరూ పాల్గొని విజయవతం చేయాలని టిడిపి నాయకులు కోరారు. ప్రారంభోత్సవాలకు వస్తున్న పురపాలక శాఖామంత్రి పొంగూరు నారా యణ, న్యాయ మైనార్టీ శాఖామంత్రి , జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎం.ఎం. ఫరూక్, రోడ్డు,భవనాల శాఖా మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి, బిసి సంక్షేమ శాఖామంత్రి సవిత, నెల్లూరు పార్ల మెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభకర్‌రెడ్డిలకు స్వాగతం పలికేందుకు ఆత్మ కూరు రూరల్ మండలంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయ కులు, కార్యకర్తలు, అభి మానులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## సుమారు రూ.15కోట్లతో ఘాట్‌రోడ్డు
### తొలిదశ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**వలేటివారిపాలెం ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** మాలకొండ శ్రీ మాల్యాద్రిలక్ష్మీనరసింహ స్వామి సన్నిధికి రెండో ఘాట్ రోడ్డు తొలిదశ జంగిల్ క్లియరెన్స్ పనులు శనివారం ప్రా రంభించారు.కొండ కింద ముఖద్వారం పక్కన మాలకొండస్వామి చిత్రపటానికి కొబ్బరికా య లు కొట్టి పూజాకార్యక్రమాలు నిర్వహించా రు.వేదపండితుల వేదమంత్రోచ్చరణాల మధ్య పనులను పొక్లెయినర్‌తో ఎమ్మెల్యే ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలకొండ స్వామి ఆలయ ప్రాధాన్యతను వివరించారు. సింగిల్ ఘాట్‌రోడ్డుతో భక్తులు పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ సమస్యను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తీసికెళ్లినట్లు చెప్పారు.దీంతో భక్తుల సౌకర్యం నిమిత్తం రెండోఘాట్ ఏర్పాటుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు.సుమారు రూ.15 నుంచి 20 కోట్ల అంచనాతో సుమారు 30మీటర్ల వెడల్పుతో 2.5కి.మీ మేర ఘాట్ రోడ్డు నిర్మించాలని సంకల్పించినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ కె.వి సాగర్‌బాబు,దేవాదాయ శాఖ డీఈ చిడిపోతు శ్రీనివాసరావు,కందుకూరు రూరల్ ఏఎస్సై కె.శ్రీనివాసులు,వలేటివారిపాలెం ఎస్సై కె.ఎం.నాయుడు,తెదేపా నేతలు మాదాల లక్ష్మి నర సింహం, హర్ష, అడ్వకేట్ పెగడా శ్రీనివాసులు,ముచ్చు ఒంకారయ్య,గుత్తా మహేశ్వరరావు,వలేటి మధు, కొంకా రమేష్,కాకుమాని మాల్యాద్రి,వీరమాసు ఆంజనేయులు, పోకూరు ఘట్టమనేని లక్ష్మినరసిం హం, ఎంపీటీసీ వలేటి నరసింహం,పెగడా మోహనరావు తదితరులు పాల్గొన్నారు.రెండోఘాట్ రోడ్డు ఏర్పాటుకు ఎమ్మెల్యే చేస్తున్న కృషిని పలువురు ప్రశంసిస్తున్నారు.

## టిట్కో గృహ సముదాయాల్ని పరిశీలించిన కలెక్టర్



**కావలి, ఫిబ్రవరి8 ప్రభాతవార్త** కావలి పట్టణ మద్దూరుపాడులోని టిట్కో గృహ సముదాయాలను జిల్లా కలెక్టర్ కె.ఆ నంద్ శనివారం పరిశీలించారు. కావలి ఎమ్మెల్యే దగుమాటితో కలెక్టర్ ఈ ప్రాంతాన్ని సంద ర్శించారు. టిట్కో గృహాల సముదాయంలో ప్రజలకు మౌలికవసతుల కల్పనకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ టిట్కో గృహాలకాల నీలో పలు సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు అర్జీలు అందచేశారు.టిట్కో గృహాల సముదాయాన్ని జిల్లా కలెక్టర్ కె.ఆనంద్, ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివా సులురెడ్డిలు క్షుణ్ణంగా పరిశీలించారు. కావలి ఆర్డీఓ వంశీకృష్ణ, మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా ఇన్‌చార్జీ మంత్రి ఫరూక్ జిల్లా పర్యటన



**నెల్లూరు, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త కలెక్టరేట్** రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదివారం జిల్లాలో పర్యటిం చనున్నారు.ఆదివారం ఉదయం9.30 గంటలకు ఆత్మకూరుకు చేరు కుని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొం టారు. ఆత్మకూరు టిడ్కోకాలనీలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఏర్పాటు చేయనున్న శ్రీసీతారాముల ఆలయ నిర్మాణానికి మంత్రి ఫరూక్ భూమి పూజ చేయ నున్నారు.అనంతరం పంచాయతీరాజ్ అతిథి గృహానికి శంకుస్థాపన, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీబాలికల గురుకుల పాఠశాల ప్రారంభ కార్యక్రమాల్లో మం త్రులతో కలిసి పాల్గొంటారు. బీసీ గురుకుల పాఠశాలలో పాత్రికేయుల సమావేశంలో పాల్గొని, బాలికలతో కలిసి సహపంక్తి భోజన కార్యక్రమాల్లో మంత్రి ఫరూక్ పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు ఆత్మకూరు నుంచి బయలుదేరి నెల్లూరు నగరంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులతో సమావేశమవుతారు. సాయంత్రం ఐదు గంటలకు కలెక్టరేట్లో అధికారులతో సమా వేశం అవుతారు. తదుపరి ఆర్అండ్ బిఅతిథి గృహంలో సాయంత్రం 6.30 గంటలకు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం అవుతారు. రాత్రి 7 గంటలకు నంద్యా లకు బయలుదేరి వెళ్తారు.

## ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఘన సన్మానం



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డిని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ప్రతినిధులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నూతనంగా పదవులు పొందిన ప్రతినిధులు రూరల్ ఇన్ఛార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో దుశాలువాలతో సత్కరించి, పుష్పగిచ్చాలు అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం ఆదాల క్యాంపు కార్యాలయంకు జిల్లా, రూరల్ వైఎస్సార్సీపీ నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ పదవులు పొందిన నూతన అధ్యక్షులకు, ఇతర పార్టీ ప్రతినిధులకు మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం నెల్లూరు విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, నాయకులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఫిబ్రవరి8 ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రానికి 1025 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 65.133టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 650, పెన్నా డెల్టాకు 2800, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.791 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# పారిశ్రామికంగా కావలి ఎంతో అభివృద్ధి జరుగుతుంది జిల్లా కలెక్టర్

### యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు



**కావలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** రామాయపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుతో కావలి పట్టణం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. శనివారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి పలుఅభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీవద్ద ఏర్పాటుచేసి సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. రామాయ పట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌తో కావలి ముఖచిత్రం పూర్తిగా మారుతుందన్నారు. రామాయపట్నంపోర్టుకు అనుసంధానంగా బిపిసిఎస్ రిఫైనరి, ఇండోసోల్ సోలార్‌ఎనర్జీప్లాంట్ వంటి అనేక పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ఈ ప్రాంత విద్యార్థులు, నిరుద్యోగ యువత అందరూకూడా స్కిల్ నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలన్నారు. పోర్టు అధారిత పరిశ్రమల్లో పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని తెలిపారు. జువ్వలదిన్నె ఫిష్షింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టుకు అత్యంత దగ్గరగా కావలి పట్టణం ఉందన్నారు. బైటప్రాంతం వారు వచ్చి ఉద్యోగాలు చేసేవిధంగా కాకుండా కావలి పట్టణంలోని నిరుద్యోగ యువత, పదోతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులందరూ ఐ.టి. ఐ ఇతర వృత్తినైపుణ్యాలుగల కోర్సులను నేర్చుకోవాలన్నారు. ఈ ప్రాంతంవారే పోర్టు ఆధారిత పరిశ్రమల్లో ఉద్యోగాలు పొందాలన్నారు. కావలి ప్రాంతంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్‌ను ఏర్పాటుచేసేందుకు కృషి చేస్తామన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి స్వంత నిధులతో ఏర్పాటుచేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు అనుసంధానంగా ఈ కేంద్రం పనిచేసేలా చర్యలు చేపడతామన్నారు. కావలి పట్టణంలో ఎమ్మెల్యే దగుమాటి ఆ హ్వానంమేరకు పలుఅభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా సంతో షంగా ఉందన్నారు. మరీముఖ్యంగా ఇందిరమ్మకాలనీలో పేదలకష్టాలు తొలగించేందుకు రోడ్డునిర్మాణానికి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నానని జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. కావలి పట్టణ అభి వృద్ధికి ప్రభుత్వపరంగా ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే దగుమాటి సూచనలమేరకు కావలి పట్టణంలోని ప్రభుత్వభూముల్లో షాపింగ్‌కాంప్లెక్స్‌లు నిర్మించేందుకు, తద్వారా వచ్చే ఆదాయాన్ని కావలి మున్సిపాలిటి అభివృద్ధికి వినియో గించేలా కృషిచే స్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమా టి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడారు. కావలి సమగ్రఅబి వృద్ధే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేష్‌లు ఇతోధికంగా సహాయసహకారాలు అందిస్తున్నారన్నారు. వారి కృషివలనే రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిష్షింగ్ హార్బర్, విమానాశ్రయం ఏర్పాటు అవుతున్నాయని ఎమ్మెల్యే దగుమాటి తెలిపారు. కావలి పట్టణ అభివృద్ధికి అడిగిన వెంటనే కోటిరూపాయలు నిధులు మంజూరు చేసిన జిల్లాకలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో షాదీమంజిల్ నిర్మాణం, కాలువల్లో పూడికతీతపనులు, పలురోడ్ల నిర్మాణం పనులను చేపడుతున్నట్లు తెలిపారు. కావలి ప్రాంత యువత స్కిల్‌ట్రైనింగ్‌కోసం స్వంత నిధులతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటుచేస్తామన్నారు. ఒక సంవత్సరంపాటు వివిధ వృత్తి నైపుణ్య కోర్సుల్లో వారికి శిక్షణ అందించి పలు పరిశ్రమల్లో ఉద్యోగాలు పొందేలా కృషిచేస్తామన్నారు. 2008లో ఇందిరమ్మ కాలనీ ఏర్పాటు అయిందన్నారు. అప్పటినుంచికూడా కనీససౌకర్యాలు లేక గత పాల కుల నిర్లక్ష్యంతో ఈ ప్రాంత ప్రజలు అనేక కష్టాలు పడ్డారన్నారు. వారందరి కష్టాలు గుర్తించి నుడా నిధులతో 8వేల కుటుంబాలకు సౌ కర్యవంతంగా ఉండేలా సిమెంటురోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ట్లు తెలిపారు. ఇందిరమ్మకాలనీలో అవసరమైన అన్ని మౌలిక వసతు లకు కృషిచేస్తామని ఎమ్మెల్యేహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిమాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేవ్యక్తి, కష్టాలనుంచి ఎదిగినవ్యక్తి కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అని తెలిపారు. అలాగే నిత్యం ప్రజలతో మమేక మయ్యే అధికారిగా యువకలెక్టర్ ఆనంద్ ప్రజల మన్నలను పొందారని కొనియాడారు. కా వలి ప్రాంతంతో తనకు 30యేళ్ల అనుబంధం ఉందన్నారు. నుడా ఛైర్మ న్‌గా కావలి ప్రాంత అభివృద్ధికి నుడా నిధులను కేటాయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కావలిలో ఇందిరమ్మకాలనీరోడ్డు నిర్మాణంతో పాటు అవసరమైన పనులకు నుడా నిధులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఎమ్మెల్యే దగుమాటి జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పూలటోపీ పెట్టారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీఓ వంశీకృష్ణ, మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధి కారి సుజాత, డిప్యూటి డిఎం అండ్‌హెచ్ఓ ఓ.బ్రిజిత, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబా బురావు, టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖన్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు, లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, తిరివీధి ప్రసాద్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ పోతుగంటి అలేఖ్య, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, టిడిపి, బిజెపి, జనసేన నేతలు, నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ విద్యా విధానాలపై చంద్రశేఖర్ రెడ్డి ఫైర్



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** గత అయిదు సంవత్సరాల కాలంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో నూతన సంస్కరణలకు, ప్రవేశపెట్టి, ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి విప్లవాత్మకమైన మార్పులకు నాంది పలికారు అన్న విషయం ప్రజలందరికీ తెలుసని దీన్ని ప్రజలు ఎవరు కాదనలేరన్నది అక్షర సత్యం అని పేర్కొన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వం.. విద్యా వ్యవస్థలో అన్నింటిని రద్దు చేసుకుంటూ పోతూ విద్యార్థులనే కాదు ఉపాధ్యాయులను కూడా ఇబ్బందులు గురిచేస్తుందని ఆరోపించారు. నెల్లూరు సిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు 117 జీవో తీసుకువస్తే దానిపై టిడిపి నేతలు. లేనిపోని అసత్య ఆరోపణలు చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 117 జీవో రద్దు చేస్తామని చెప్పి ఉపాధ్యాయులకు హామీ ఇచ్చి ఈరోజు రద్దు చేస్తున్నట్లు నటించి మోడల్ స్కూల్ కాన్సెప్ట్‌ను చంద్రబాబు నాయుడు ప్రవేశపెడుతున్నారని అన్నారు. 117 జీఓను రద్దు చేసిన వారు పాత విధానంలో పాఠశాలలను కొనసాగించకుండా ఇలా మోడల్ స్కూల్ కాన్సెప్ట్ తీసుకొచ్చి ఉపాధ్యాయులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈరోజు చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన మోడల్ స్కూల్స్ కాన్సెప్ట్ విధానం ద్వారా ఈరోజు 22 వేల ప్రైమరీ స్కూల్స్ మోడల్ ప్రైమరీ స్కూల్స్‌లో విలీనం అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇది సరికాదనిదీన్ని ప్రజలు ఎవ్వరు అంగీకరించరన్న విషయం కూటమి ప్రభుత్వం అర్థం చేసుకోవాలన్నారు. అసలు ఈ రాష్ట్రంలో పూర్తిగా యూపీ స్కూల్స్‌ని మూసివేయా లనే విధంగా చంద్రబాబు నాయుడి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. యూపీ స్కూల్స్‌లో 6,7 తరగతులు చదువుతున్న పిల్లలు 30 మంది కంటే తక్కువగా ఉంటే ఆ స్కూల్స్‌కు యూపీ స్కూల్స్ హోదా తీసివేసి వాటిని ప్రైమరీ స్కూల్స్‌గా మార్చేస్తామని ప్రభుత్వం చెబుతుందని ఇంతకంటే దుర్మార్గం ఇంకోటి ఉంటుందా అన్నారు. దీంతో పేద విద్యార్థులు సుదూర ప్రాంతాల్లో ఉన్న హై స్కూల్‌కి వెళ్లే పరిస్థితి ఉండదని దీంతో వారు చదువుకు దూరం అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ఎంఈఓ 2, విధానాన్ని రద్దు చేయడం దురదృష్టకరమన్నా రు. గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో 70 శాతం మంది కాంటాక్ట్ లెక్చరర్లు ఉంటే అందర్నీ పర్మినెంట్ చేసే ఆలోచనతో జగన్మోహన్ రెడ్డి జీవో తీసుకొస్తే ఈరోజు ఆ జీవో కూడా రద్దు చేసి వారందరూ అదే వ్యవస్థలో కొనసాగే పరిస్థితి తీసుకొచ్చి వారి ఆశలను ఒమ్ము చేశారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు నేడు విధానం ద్వారా పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మార్చి ఆర్ఓ మంచినీటి సిస్టం, పరిశుభ్రమైన వాష్ రూమ్స్,ఐఎఫ్‌పి ప్యానల్ బోర్డ్స్, బైజూస్ ట్యాబ్, ఇంగ్లీష్ మీడియం విద్య, టోఫెల్ శిక్షణ, ఐబి సిలబస్, సిబిఎస్ఈ సిస్టం, తీసుకొస్తే, వాటన్నింటిని రద్దుచేసి ఈరోజు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. అమ్మ ఒడి రద్దు విదేశీ విద్యాదీవెన రద్దు, పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ రద్దు, ఇలా అన్ని రద్దు చేసుకుంటూ పోయి.. ఏం సాధిస్తారని ప్రశ్నించారు. ఇలా చేస్తే ప్రజాగ్రహం తప్పదని.. ప్రజాక్షేత్రంలో ప్రజలు గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బుద్ధి మార్చుకొని విద్యా వ్యవస్థలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# మానవత్వం చాటుకున్న నగర డిఎస్పి సింధు ప్రియ



**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ఊరు గాని ఊరు వచ్చి ఇబ్బం దులు పడుతున్న ఒక కుటుంబానికి తన వంతు సాయం చేసి మానవత్వం చాటుకున్నారు నెల్లూరు నగర డిఎస్‌పి సింధు ప్రియ అల్లూరు సీతారా మరాజు మన్యం జిల్లా పాడేరు గ్రామానికి చెంది న ఓ కుటుంబం తిరుమ ల యాత్ర ముగించుకొని ఇంటికి వెళ్తూ కుటుంబ సభ్యుల్లో ఉన్న ఒక గర్భవతి అత్యవసర వైద్యం కోసం నెల్లూరులో ఆగారు. ఈ వైద్యం అందించే సమయంలో తమ వెంట తెచ్చుకున్న నగదు పూర్తిగా అయిపోవడంతో ఏం చేయాలో పాలు పోక దిగాలు పడిపోయారు. ఈ విషయం ఫోన్ ద్వారా నగర డిఎస్పి సింధు ప్రియకు తెలియడంతో ఆమె వెంటనే సంతపేట పోలీసులను సంబంధిత కుటుంబ సభ్యులను ఆదుకోవాల్సిందిగా ఆదేశించారు. వెంటనే స్పందించిన సంతపేట సీఐ దశరథ రామారావు తమ సిబ్బందిని సంబంధిత కుటుంబ సభ్యుల వద్దకు పంపించి, వారికి భోజనం వసతులు, తిరిగి స్వగ్రామానికి వెళ్లడానికి రైల్వే టికెట్లు, ఖర్చులకు కొంత నగదు ఏర్పాటు చేసి పంపడం జరిగింది. డీఎస్పీ తీసుకున్న చొరవపట్ల నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అరాచక పాలన అంతం.. అభివృద్ధి ప్రారంభం

## పాటూరులో 60 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం



**కోవూరు,ఫిబ్రవరి 8ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. కోవూరు మండలం పాటూరు గ్రామంలో శనివారం వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 15వ ఆర్థిక సంఘం నిధులు పక్కదారిన పట్టాయన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పైసా ప్రజావసరాలకే వినియోగిస్తున్నామన్నారు. గ్రామాల్లో పారిశుధ్యంపై సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యమంత్రి పరిపాలన దక్షత కారణంగా అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు దూసుకుపోతుందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నా మన్నారు. స్థానిక నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వారికి మరింత అవగహన కల్పించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రతిపక్షం చేసే విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. అంతకుముందు పాటూరు గ్రామం విచ్చేసిన ఎమ్మెల్యేకు ఊరి పొలిమేర నుంచి నేతలు పూలవర్షం కురిపిస్తూ మేళతాళాలు, మంగళవాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యామాలమ్మ ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, పంచాయతీరాజ్ డీఈ మోహన్‌రావు, ఏఈలు పరమేశ్వరలింగం, మాధవయ్య, చైతన్య, గిరి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, తహసీల్దార్, నిర్మలానంద బాబా, నీటి సంఘం అధ్యక్షుడు ఆదాల శివారెడ్డి, అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, సర్పంచ్ విజయ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి, మాజీ ఎంపీపీ వెంకటరమణమ్మ, పార్టీ సీనియర్ నాయకులు రవీంద్రరెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్, వేగూరు సుబ్బానాయుడు, కరేటి శ్రీనివాసులు, ఉప ఎంపీపీ సాయి లక్ష్మి, అశోక్‌రెడ్డి, నాగరాజు, బాలరవి,దాసరి మురళి, నాటకరాణి వెంకట సుధాకర్, గుత్తికొండ వెంకయ్య, చింతలపూడి పెంచలయ్య, రవీంద్రరెడ్డి, వంశీధర్‌రెడ్డి, శేషయ్య, సుబ్బానాయుడు, శ్రీనివాసులు, గాదిరాజు అశోక్‌కుమార్, జహంగీర్, మసూద్, తదితరులు ఉన్నారు. జనసేన నాయకులు శ్రీనివాసులురెడ్డి, అల్తాఫ్, మున్వర్‌బాషా, బీజేపీ నాయకులు సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

## రాధన్నకు సతీవియోగం



**కోవూరు,ఫిబ్రవరి 8ప్రభాతవార్త :** కోవూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ , వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి సతీమణి పచ్చిపాల విజయలక్ష్మి శనివారం మృతిచెందారు. వారి పార్థివదేహాన్ని బంధువులు, శ్రేయోభిలాషులు, మిత్రుల సందర్శనార్థం స్థానిక రైల్వే ఫీడర్స్ రోడ్డులోని పచ్చిపాల అతిథి గృహంలో ఏర్పాటు చేశారు. ఈ మృతదేహాన్ని పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ వచ్చి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజయలక్ష్మి అంత్యక్రియలు ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## కోవూరులో బిజెపి సంబరాలు



**కోవూరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** ఢిల్లీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధికంగా 48 స్థానాలు కైవసం చేసుకుని ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించనున్న సందర్భాన్ని పురస్కరించుకొని శని వారం రాత్రి కోవూరు బజార్ సెంటర్ లో భారతీ య జనతా పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకు న్నారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పోలీ శెట్టి సుబ్బారావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమిత్ షాలు ప్రత్యేకంగా కృషిచేసి ఢిల్లీకి జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేలా పావులు కదిపారన్నారు ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఢిల్లీ ప్రజలకు కోవూరు భారతీయ జనతా పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు ఈ సందర్భంగా ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఇనమడుగు పాటూరు గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## ఢిల్లీ పీఠంపై బిజెపి జెండా... కావలిలో విజయోత్సవ సంబరాలు



**కావలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించడంతో శనివారం కావలి పట్టణం మాగుంటపార్వతమ్మ ట్రంకురోడ్డు శివాజి సెంటర్‌లో బిజెపి విజయోత్సవ సంబరాలు నిర్వహించింది. బిజెపి కావలి పట్టణ 1వ అధ్యక్షుడు మందా కిరణ్‌కుమార్ అధ్యక్షతన సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడారు. 27యేళ్ల తర్వాత ఢిల్లీపీఠం బిజెపి కైవసం చేసుకోవడంపట్ల ఎంతో అనందంగా ఉందన్నారు. బాణాసంచా పెద్దఎత్తున పేల్చారు. మిఠాయిలు పంపిణి చేశారు. ఢిల్లీగడ్డ బిజెపి అడ్డా అంటూ నినాదాలు చేశారు. ఢిల్లీ ప్రజలు బిజెపి పార్టీని ఆదరించారన్నారు. సంక్షేమం, అభివృద్ధి ప్రధాన అజెండాగా పెట్టుకుని బిజెపి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుట్టుబోయిన బ్రహ్మానందం, సివిసి సత్యం, అమరా వెంకటసుబ్బారావు, అంచిపాక కమల, పరుసు వెంకటేశ్వర్లు, పరుసు మధు, వింతా రంగారెడ్డి, కూరాకుల సవీంద్ర, మద్దిశెట్టి నరేంద్ర, సుందరశెట్టి సుజి, కోడూరు మురళికృష్ణ, మనోజ్ కుమార్, మట్టా మల్లికార్జున, పాదర్తి సుబ్బారావు, మొగళ్లపల్లి రాజ, తూమాటి తిరుపతిస్వామి, మామిడి వెంకటేశ్వర్లు, కామాక్షమ్మ, తిరుపతయ్య, ప్రసన్నకుమార్, సుబ్రహ్మణ్యం, రాకేష్, మణిదీప్, మేఘనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ని కలిసిన బాపనపల్లి



**ఉలవపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ఉలవపాడు మండల ఆర్యవైశ్య అధ్యక్షులుగా బాపనపల్లి సుబ్రహ్మణ్యం ఎన్నికైన సందర్భంగా కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని మాలకొండ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య కమిటీ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బాపనపల్లి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు బలస సురేష్‌కుమార్, కార్యదర్శి పొన్నూరు రామాంజనేయులు, ఉప కార్యదర్శి దివ్య నందగుపతన, కోశాధికారి మేడ అర్జున్, ఉప కోశాధికారి వాగిచర్ల రాఘవేంద్ర కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లెప్రసీ కేసులు కనపడుతున్నాయి... ఇంటింటి సర్వే చేపట్టాలి..!

### జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ వి సుజాత

**కావలి, ఫిబ్రవరి08 ప్రభాతవార్త :** లెప్రసీ కేసులు కొన్ని ప్రాంతాల్లో కనపడుతున్నాయని అందుచేత ఇంటింటి సర్వే చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.సుజాత ఆదేశించారు. కావలి డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయ ప్రాంగణంలో



శనివారం రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇంటింటిసర్వే చేపట్టి లెప్రసీ కేసులను గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. క్యాన్సర్‌పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ అందరూ చేయించుకుని మొదటి దశలోనే నయం చేయించుకోవచ్చునన్నారు. ప్రజలందరూ కమ్యూనికేబుల్ వ్యాధులపట్ల, టి.బి రోగనిర్ధారణపట్ల అవగాహన కల్పించాలన్నారు. ఎఎన్‌ఎమ్, సూపర్‌వైజర్స్‌కు తగు సూచనలిచ్చి జిల్లాలో వైద్యఆరోగ్యశాఖను అన్ని విభాగాల్లో ప్రథమంగానిలిచేలా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పి.బ్రిజిత, కావలి ఏరియా వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ పి.పద్మావతి, కావలి డివిజన్ మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎమ్‌లు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధుల పట్ల అప్రమత్తం: డాక్టర్



**వలేటివారిపాలెం ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** క్యాన్సర్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక వైద్యాధికారి శివసిద్దప్ప ప్రజలుకు సూచించారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే తమ సిబ్బందికి తెలియచే యాలన్నారు. ఈ వ్యాధి నోరు, బ్రెస్ట్, గర్భం తదితర అవయవాలపై ఎక్కువ ప్రభావం చూపుతుం దన్నారు .శనివారం చుండిలో సంచార వైద్యశాలను నిర్వహిఒచారు. ఈ సందర్భంగా ఆయన పలువురుకి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ప్రమీల, ఎంఎల్‌హెచ్‌పీ శిరీషా తదితరులు ఉన్నారు.

## వడ్లమూడిపల్లి గ్రామంలో రాములవారికి కళ్యాణం



**ఉదయగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని వడ్లమూడి పల్లిలో సీతారాముల కళ్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు స్వామివారికి కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు. నిర్వాహకులు, భక్తులకు అన్నదానం ఏర్పా టు చేశారు.

## నాయకులు జాకీర్ హుస్సేన్‌ని ఆదర్శంగా తీసుకోవాలి



**ఉదయగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని బీజంపల్లి గ్రామంలో శనివారం 138వ జయంతి సందర్భంగా భారతరత్న జాకీర్ హుస్సేన్‌ని ఆదర్శంగా తీసుకోవాలని అవాజ్ కమిటీ సభ్యులు నాయబ్ రసూల్ తెలిపారు. ఉదయగిరి మండలంలోని బిజ్జంపల్లి గ్రామంలో డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఫొటోకు పూలమాల వేసి నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాకీర్ హుస్సేన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అవాజ్ కమిటీ సభ్యులు, నాయకులు నాయబ్ రసూల్, బాలకృష్ణ, అబ్దుల్ రజాక్, మహిళామణులు, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## స్టెమీ గుండెకు భరోసా

**- గుండెపోటుకు అత్యవసర పరిస్థితిలో అందుబాటులో ఉన్న ఇంజక్షన్లు**



**కోవూరు,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆస్పత్రిలో గుండెకు భరోసా కల్పించేందుకు స్టెమీ ఇంజక్షన్లు అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉన్నాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన స్టెమీకి సంబంధించి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెపోటు లక్షణాలు కనిపించి గుండె దడ, స్పృహ కోల్పవడం వంటి లక్షణాలు ఉంటే మొదటి గంటలోనే తీసుకోవాల్సి న చికిత్స 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి వెంటనే దగ్గరలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రానికి రోగిని తీసుకురావాలన్నారు. మొదటి గంటలోనే ప్రాథమిక పరీక్షలు నిర్వహించి 45 వేల రూపాయలు విలువ గల 10ప్లస్ ఇంజక్షన్‌ను ఉచితంగా అందించి రోగి ప్రాణాలను ప్రాథమికంగా కాపాడేందుకు తమవంతుగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అదే 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆస్పత్రికి రోగిని తరలించడం జరుగుతుందన్నారు. గుండెపోటు సోకిన వారికి మొదటి గంట మాత్రం అత్యంత కీలమమని, వెంటనే తగు చర్యలు తీసుకుని ప్రాణాలు కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ముఖ్యంగా ఈ గుండెకు సంబంధించిన వ్యాధులపై ఇంజక్షన్లు, దీని నివారణకు సంబంధించి అన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సేవలు లభ్యమవుతాయన్నారు. ఇటువంటి మంచి అంకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని దీనిని కోవూరు పరిసర ప్రాంత ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ గంగాధర్, తదితరులు ఉన్నారు.

## చేజర్లలలో బిజెపి సంబరాలు



**చేజర్ల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో బిజెపి నాయకులు శనివారం సంబరాలు నిర్వహించారు. డిల్లీలో బిజెపి అఖండ విజయం సాధించినందుకు ఈ సంబరాలు నిర్వహించినట్లు బిజెపి నేతలు తెలిపారు. బిజెపి నాయకులు బాణా సంచిని కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం జిల్లా ఉపాధ్యాక్షులు బత్తల కృష్ణయ్య మాట్లాడుతు డిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభంజనం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా డిల్లీలో బిజెపి ఘనం విజయం సాధించిందన్నారు. ఇప్పటికి దేశంలో 21 రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. దక్షణాది రాష్ట్రాలలో కూడా బిజెపి పాగా వేస్తుందని అన్నారు. అనంతరం బిజెపి సీనియర్‌నాయకులు కుంకు బాలయ్యానాయుడు మాట్లాడుతు డిల్లీ ప్రజలు ఏక పక్షంగా కేజ్రివాల్‌ని ఓడించారని, భారతీయ జనతాపార్టీకి 48 సీట్లు అఖండ మెజార్టీతో కట్టబెట్టారని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపినాయకులు ఈఎంసి జగ్గారెడ్డి, వెంకట్రామనాయుడు, కొండ కోటేశ్వర్‌రెడ్డి, వరికూటి ప్రేమచంద్, హజరత్తయ్య పాల్గోన్నారు.

## అత్యంత భక్తి శ్రద్దల నడుమ భీష్మ ఏకాదశి వేడుకలు



**మనుబోలు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక విష్ణు ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్థానిక విష్ణు ఆలయంలోని శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వార్లకు ఆలయ అర్చకులు హనుమాచార్యులు సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం పంచామృ తాబి ేషకాలను సాంప్రదాయబద్దంగా వేదమం త్రలతో నిర్వహించారు. అనంతరం స్వామి వార్లను ప్రత్యేకంగా పూలతో పట్టు వస్త్రాలతో అలంకరించారు . స్వామి వారి సన్నిధిలో సామూహికంగా లక్ష తులసి పూజ అర్చనను దేవ మంత్రాలతో నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గోని లక్ష తులసి దళతో పూజలు నిర్వహించారు. మధ్యహ్నం భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆమంచర్ల సుధాకర్‌రెడ్డి ఉభయదాతలుగా వ్యవహారించారు. కార్యనిర్వాహకులు పెనుగొండ సుధాకర్, చల్లా శ్రీదర్, కాంద్ర భాను, ముంగరధనుంజయ, శివమ్మ, పద్మమ్మ, పొట్టి సుబ్బారావు, మస్తాన్‌కుమార్, పముజల, సుధీర్ తదితరులు వున్నారు.

## కావలిలో అండర్‌పాస్ బ్రిడ్జిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కావలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** కావలిపట్టణ ముసునూరులో అండర్‌పాస్ బ్రిడ్జిని జిల్లా కలెక్టర్ కె.ఆనంద్ శనివారం పరిశీలించారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, ఆర్డీఓ వంశీకృష్ణ, మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్లోపేడు-దగదర్తి మెటల్ రహదారిలో తరచూ ప్రమాదాలు

**దగదర్తి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** దగదర్తి మండలం ఎల్లోపేడు గ్రామంలో మెటల్ రోడ్డులో నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి తరచూ ప్రమాదాలకు నిలయంగా మారుతుంది. అసలే ప్రమాదకరమైన మలుపు, దానికి తోడు మెటల్ రాళ్ల రోడ్డుపై దొర్లి టైర్లు జరి క్రింద పడి పలువురు గాయాలపాలవుతున్నారు. గత కొన్ని నెలలుగా ఈ మెటల్ రహదారి కారణంగా అనేక మంది ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్లపై డేంజర్‌తో వాహనదారులకు యమపాశాలుగా రహదారి తయారైంది. గత ప్రభుత్వాల నిర్లక్ష్యానికి కామినేనిపాలెం, మబ్బుగుంటపాలెం, వెలుపోడు గ్రామ ప్రజలు ఆ రహదారిగుండానే దగదర్తికి నెల్లూరుకు పోవాలన్న రావాల్సి ఉంటుంది. వాహనదారులు ప్రమాదాలకు గురి కావాల్సి వస్తుందని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను, నాయకులను గ్రామ ప్రజలు కోరుతున్నారు. మంచి కార్యక్రమాలు చేస్తారని స్థానిక శాసనసభ్యులు వారికి కావలి నియోజకవర్గం ప్రజానీకం ఎంతో ఆశాభావంతో ఆయనను కొనియాడుతున్నారు. ఆయన ప్రజల కష్టాలు తన దృష్టికి వచ్చిన సహించని హృదయ వంతులుగా ఎంతో స్ఫూర్తిగా తనదైన శైలిలో పనులు పూర్తి చేస్తారన్న పేరును సంపాదించిన ఎమ్మెల్యేగా తక్కువ కాలంలోనే గుర్తింపు పొందిన ఏకైక కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి. అలాంటి మహానుభావులకు మా గ్రామ ప్రజల కష్టాలను మానవత హృదయంతో గమణించాలని ప్రజల ఆశాజ్యోతిగా మూడు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## బీజేపీ శ్రేణుల సంబరాలు



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం కొత్తూరు గ్రామ మండల ఆఫీస్ సెంటర్‌లో బీజేపీ నాయకులు ఢిల్లీలో బీజేపీ గెలిచిన సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేవూరు వెంకట్రావు, సీహెచ్ గాంధీ, కేతిరెడ్డి అవినాష్‌రెడ్డి, అతిపాటి శరత్, దొంతాల మహేష్, నెల్లూరు శ్రీనివాసులు, నెల్లూరు వెంకట శేషయ్య, లేబూరు సతీష్‌రెడ్డి, చిలకూరు సుదీప్‌రెడ్డి, ముసలి శ్రీనివాసులు, నేత్రంబాక శివప్రసాద్, తువ్వర రాంబాబు, మేనాటి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



**లింగసముద్రం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో జరిగిన శ్రీ కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. శనివారం ఆయన విగ్రహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో గ్రామస్తులు, వేద పండితులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కోదండరామస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భీష్మఏకాదశి సందర్భంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రత మహోత్సవం





**నెల్లూరు,ఫిబ్రవరి8 ప్రభాతవార్త-విద్య :** భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం నగరంలోని స్థానిక పప్పులవీధిలోని శ్రీ పసన్న ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీ రమాదేవీ వీవ వెంకట సత్యనారాయణ స్వామి వారి సమూహిక వ్రత మహోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు 70కి పైగా దంపతులు ఈ మహోత్స వంలో పాల్గొని వ్రతాన్ని చేపట్టారు. వ్రతానంతరం దంపతులకు స్వామి వెండి డాలరు ప్రతిమ, అన్నవరం నుండి ప్రత్యేకంగా తెప్పించిన ప్రసాదాలు, రవ్వ పొంగలి, చెక్కలను ప్రసాదంగా అందించారు. అనంతరం 300మందికిపైగా భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. అలాగే ఈ వ్రతంలో పాల్గొన ప్రత్యేక దంపతులకు శుభమస్తు షాపింగ్‌మాల్ నిర్వాహకులు బ్యాగ్స్‌ను అందజేశారు. ఆలయ నిర్వహణ కార్యదర్శి, ఆలయ కమిటీ సభ్యులు సహకారంతో జైశ్రీరామ హనుమాన్ భక్తబృందం ఆధ్వర్యంలో 25మంది ఉభయకర్తలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాల్గొని స్వామివారి తీర్ధ ప్రసాదాలు తీసుకుని తరించారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మాఘమాస శుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి శనివారం ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్ర స్వామి, భక్తులు ఉన్నారు.

## భారీ స్థాయిలో అన్నదానం



**కోవూరు,ఫిబ్రవరి 8ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా నిర్వహించిన సామూహిక లక్ష తులసీ పూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు భక్త బృందం వారిచే భారీస్థాయిలో అన్నప్రసాద వినియోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు హరినామ స్మరాన్ని భక్తిశ్రద్ధలతో పటించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి దర్గయ్య, కోదండరామ స్వామి దేవస్థాన పున: నిర్మాణ దాత కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ ఛైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, రుత్వికులు నాగరాజాచార్యులు, రాఘవాచార్యులు, నాగేశ్వరరావు స్వామి, తదితరులు ఉన్నారు.

## పెద్ద కాలువలో మృతదేహం

**విడవలూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండలం అలగానిపాడు గ్రామం పెద్ద కాలవలో మృతదేహాని స్థానిక ప్రజలు గుర్తించి పోలీస్ స్టేషన్‌కు సమాచారం తెలుపగా హుటాహుటిన ఎస్సై పి.నరేష్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీశారు. వివరాలు కొడవలూరు మండలం రాజుపాలెం గ్రామం నిమ్మ తోట కాలనీకి చెందిన మురళి (53) శుక్రవారం ఉదయం ఇంటి నుండి వెళ్లడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఆయన తెలియజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరుకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## స్పెషల్ ఫోర్స్‌తో రోడ్ మార్చ్



**ఆత్మకూరు,ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలో ఆదివారం 5మం ది మంత్రులతో పలు అభివృద్ధి కార్యక్ర మాలు ఉండడంతో ఆయా ప్రాంతాల్లో ఆత్మకూరు సిఐ గంగాధర్ ఆధ్వర్యంలో నిఘా కొరకు స్పెషల్ ఫోర్స్‌తో శనివా రం పట్టణంలో రోడ్డు మార్చ్‌ను నిర్వ హించారు. స్పెషల్ పోలీస్ ఫోర్స ప్రత్యేక ఆయుధాలతో పట్టణంలో నిఘా పర్యవేక్షణ చేస్తారని , ఆది వారం జరిగే 5మంది మంత్రుల కార్యక్రమానికి ఎటువంటి విఘాతం కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని సిఐ గంగాధర్ తెలిపారు. 5మంది మంత్రులు, ఒక ఎంపి ఇతర విభాగాలకు చెందిన మొత్తం 15మంది ముఖ్యమైన వ్యక్తులు ఆదివారం కార్యక్రమంలో పాల్గొననుండడంతో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పట్టణం పూర్తిగా పోలీసు ఆధీనంలోకి తీసుకొని ప్రత్యేక నిఘా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి కార్యక్రమాలు పూర్తయ్యేంతవరకు పట్టణంలో రాకపోకలపై ఆంక్షలు విధించనున్నట్లు వారు తెలిపారు. ఆర్టీసి డిపో నుండి పట్టణంలోకి ఎటువంటి వాహనాలను అనుమతించమని, చెరువు ప్రాంతం నుండి సోమశిల, చేజర్ల వైఊపు ఉండి పట్టణంలోకి వచ్చే వాహనాలు టెక్కే ప్రాంతం మీదుగా పట్టణంలోకి వెళ్ళాలన్నారు .పట్టణ ప్రజలు సహకరించాలని సిఐ కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ రాజేష్, పోలీస్ సిబ్బంది, స్పెషల్ ఫోర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎబి కండ్రిక లో బెల్ట్ షాప్ నిర్వాహకుడు అరెస్ట్



**బిట్రగుంట ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** బోగోలు మండలం ఎబికండ్రికలో శనివారం మద్యం బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న గోగుల. శ్రీకాంత్ ను అరెస్ట్ చేసి అతని వద్ద 12 రాయల్ బ్రాంది 180 ఎమ్ఎల్ సీసాలు స్వాధీనం చేసుకొన్నట్లు కావలి ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ దేవిక, సిబ్బంది పాల్గొన్నారు.

## వెట్టి చాకిరి సామాజిక నేరం... సామాజికవేత్త మాలకొండారెడ్డి



**బిట్రగుంట ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** సమాజంలో వెట్టి చాకిరి నిర్మూలన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి పేర్కొన్నారు. ఫిబ్రవరి 9 న వెట్టి చాకిరి నిర్మూలనా దినోత్స వం సందర్భముగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ ఆర్టికల్ 23 ప్రకారం వెట్టి చాకిరి నిర్మూలన చట్టం 1976 లో ఐఏఎస్ లకే ఆదర్శప్రాయుడైన ఎస్సార్ శంకరన్ వెట్టిచాకిరి నిర్మూలనపైన ప్రత్యేకమైన చర్యలు చేపట్టి అమలు చేయడానికి తన జీవితాంతం కృషి చేసిన మహనీయులని కొనియాడారు. ఇప్పటికైనా వెట్టిచాకిరి కార్మికులను గుర్తించి వారి సంక్షేమం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు నిరంతరము కృషిచేసి ఈ యొక్క చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు..

## రుణదరఖాస్తులకు గడువు పొడిగింపు

**బిట్రగుంట ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** మండలంలోని బిసి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకునే బీసీ, ఈ బీసీ, వైశ్య, బ్రాహ్మణ, రెడ్డి, లబ్ధిదారులకు ఈనెల 12వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు అర్హులైన లబ్ధిదారులు ఆన్లైన్లో గతంలో సూచించిన విధంగానే తమ దరఖాస్తు ని నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## బుచ్చిలో బిజెపి నేతల సంబరాలు,ర్యాలీ



**బుచ్చి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** డిల్లీ ఎన్నికలలో బిజెపి విజయదుందుభి మోగించిన సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం రూరల్ మండల అధ్యక్షులు మనోహర్‌రెడ్డి నేతృత్వంలో బిజెపి నేతలు సంబరాలు నిర్వహించారు. బాణా సంచి కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్బంగా మనుహోర్ మాట్లాడుతు డిల్లీ ప్రజలు అభివృద్దిని కాంక్షించి బిజెపికి పట్టం కట్టారని వారు పేర్కున్నారు. అవినతి పునాదులు పై నిర్మితమైన ఆప్ పార్టీని డిల్లీ ప్రజలు సాగనంపారని ఎద్దెవ చేశారు. కాంగ్రెస్‌పార్టీతో ఏ పార్టీ పొత్తు పెట్టుకున్న ఆపార్టీ ఓడిపోవడం ఖాయమని అన్నారు. ఈ సందర్బంగా వారు డిల్లీ ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బిజెపి సీనియర్ నాయకులు గండి రఘురామయ్య, పెజ్జాయి కృష్ణారెడ్డి, ఆలూరు నాగవేణి, గంజం పెంచలప్రసాద్, మాచవం శ్రీనివాసులు, వన్నెపంట బాల రాఘవరెడ్డి, కోప్పోలు మస్తానయ్య, చీమల వెంకటరమణయ్య, నీలం వెంకటేశ్వర్లు, షేక్.ఖాసిం, అల్లం మస్తానయ్య, గుంజి మల్లికార్జున, కోనేరు శ్రీనివాసులు, బత్తలపల్లి వెంకటరమణారెడ్డి, భూమిరెడ్డి రవిచంద్రారెడ్డి, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు, బిర్యాని పంపిణి చేసిన హ్యాపీసేవాసంస్థ



**కావలిరూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** కావలిరూరల్ మండలం ఆముదాలదిన్నె గిరిజనకాలనీలోని నిరుపేద గిరిజనులకు శనివారం హ్యాపీసేవాసంస్థ సభ్యులు, విశ్రాంత ఉపతహశీల్దారు మొగల్‌సిరాజ్ బేగ్, సల్మాల మనుమరాలు షేక్.రైసా మొదటి పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లు, బిర్యానిపాకెట్లు పంపిణి చేయడం జరిగింది. చిన్నారులకు స్వీట్స్, బిస్కెట్లు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా హ్యాపీసేవాసంస్థ గౌరవఅధ్యక్షులు షేక్.ఖాదర్‌బాష మాట్లాడారు. హ్యాపీసేవాసంస్థలో గౌరవసలహాదారులుగా ఉంటూ సంస్థ తరఫున ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తున్న మొగల్‌సిరాజ్‌బేగ్ మనవరాలు పుట్టినరోజు వేడుకలు పేదలసమక్షంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హ్యాపీసేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాష, గౌరవసలహాదారులు చేవూరు ప్రభయ్య, సయ్యద్, నౌషాద్‌ఆలీ, లోక్‌సత్తా నాయకులు ఎం.మాలకొండారెడ్డి, సిరాజ్‌మొగల్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందచేసిన జిల్లా కలెక్టర్



**కావలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ కె.ఆనంద్, ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు అంద చేశారు. కావలి పట్టణ ఇందిరమ్మ కాలనీలో ఏర్పా టుచేసిన సభలో శనివారం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అంద చేశారు. ఈ కార్య క్రమంలో ఆర్డీఓ వంశీకృష్ణ, మున్సి పల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్, టిడిపి, బిజెపి, జనసేన నాయకులతోపాటు కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దగదర్తిలో బీజేపీ శ్రేణుల సంబరాలు



**దగదర్తి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా దగదర్తిలో ఆ పార్టీ శ్రేణులు శనివారం సంబరాలు నిర్వహి ంచారు. మండల అధ్యక్షులు కమ్మ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు మునిరత్నం నాయుడు, నెల్లూరు రమణారెడ్డి, మారెళ్ళ వెంకటేశ్వర్లు, నరేష్‌లు పాల్గొని బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి ఆనందోత్స వాలతో సంబరాలు జరుపుకున్నారు.

## ఖాజావలిని పరామర్శించిన వీబీఆర్



**నెల్లూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త -వైద్యం :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, నుడా మాజీ డైరక్టర్ ఖాజావలి సతీమణి గత నెల అనారోగ్య కారణాలతో కాలం చేయడంతో తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకులు, నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, శనివారం ఖాజావలిని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. నగరంలోని స్థానిక బాలాజీ నగర్ మసీద్ సెంటర్ వద్ద నున్న ఖాజావలి నివాసానికి వెళ్లి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా బీవీఆర్ ఖాజావలి కటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఖాజావలి సోదరుడు భాషు తో పాటు స్థానిక 14,15వ డివిజన్ల టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆయనతో పాటు ఉన్నారు.

## ఫైర్‌స్టేషన్ పూర్తి నిర్మాణానికి టెండర్లు



**ఆత్మకూరు,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** ఆత్మకూరులో ఫైర్‌స్టేషన్ నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర పోలీస్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పోరేషన్ టెండర్లు వేయాలని పిలుపునిచ్చింది. ఆత్మకూరు పట్టణంలో 1983లో నిర్మించిన ఫైర్ స్టేషన్ బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దానిపక్కనే నూతన భవన నిర్మాణానికి 2016లో టెండర్లు పిలవగా అప్పట్లో కాంట్రాక్ట్ తీసుకున్న వ్యక్తి భవన నిర్మాణదశలో ఆకస్మికంగా మృతిచెందాడు. దాంతో అప్పటినుండి ఇప్పటివరకు ఆ భవనం నిర్మాణం జరగక అలాగే ఉండిపోవడంతో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ ఫైనాన్స్ ద్వారా 42లక్షల రూపాయలు నిధులు విడుదల చేస్తూ టెండర్ల ప్రక్రియను ప్రారంభించారు. జిల్లాలో బుచ్చిరెడ్డిపాళెంతో పాటు ఆత్మకూరులో కూడా భవన నిర్మాణానికి ఈనెల 6వ తేదీ నుండి ప్రారంభమైన ఈ టెండర్ ప్రక్రియ ఈనెల 22 వరకు ఆన్‌లైన్‌లో టెండర్లు వేసే ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. టెండర్ల ప్రక్రియ తర్వాత భవన నిర్మాణం త్వరగా పూర్తిచేసేందుకు ఫైర్ శాఖ అధికారులు సిద్ధంగా ఉన్నారన్నారు. దీంతో భవన నిర్మాణం త్వరగా పూర్తిచేసుకొని పూర్తి_స్థాయి కార్యాలయ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

## మానవత్వం చాటుకున్న ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ



**బుచ్చి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న నక్కారమణయ్య అనారోగ్యంతో బాధపడుతు గత 15 రోజులుగా తిరుపతి లోని రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ పెద్దూరు హరిజనవాడకి వెళ్ళి మృతు దు నక్కా రమణయ్య మృతదేహానికి నివాళుల ర్పించారు. బుచ్చి మున్సిపాల్టీ తరపున 15 వేల రూపాయాలు ఆర్ధిక సహాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి వున్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** సాంఘిక సంక్షేమ బీసీ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తు న్న విద్యార్థులు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బీసీ బాలికల వసతి గృహ సము దాయంలో శనివారం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు , ఆరోగ్య సిబ్బందితో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. బయట షాపులో విక్రయించే తినుబండారాల జోలికి వెళ్లకుండా చూడాలన్నారు. అదేవిధంగా సంక్షేమాధికారులు వారి వారి వసతి గృహ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారులు పద్మ, సుప్రజ, జ్యోతిరాణి, లక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## గంగాధరంను స్ఫూర్తిగా తీసుకోవాలి



**కోవూరు,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధరంను నేటి యువత, వైద్యులు ఆదర్శంగా తీసుకోవాలని కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఇటీవల కృష్ణానదిలో 15 కిలోమీటర్లు ఈది పది మందిలో 8వ స్థానాన్ని సంపాదించి ఇటీవల నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పొందిన ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధరంను సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన విభాగంలో ఈత పోటీల్లో పాల్గొని పతకాన్ని , ప్రశంసాపత్రం పొందడం శుభపరిణామం అన్నారు. ఇటువంటి వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సన్మాన గ్రహీత డాక్టర్ గంగాధరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏదోక క్రీడల పట్ల దృష్టి సారిస్తే మానసిక ప్రశాంతత వస్తుందన్నారు. ప్రధానంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న వైద్యులు కానీ, ఆరోగ్య సిబ్బంది ఈత పట్ల దృష్టి సారించాలన్నారు. దీని వలన మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యం కూడా చేకూరుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సలావుద్దీన్, వంశీ కృష్ణ, ప్రసంగించారు.

## స్కూటీ బోల్తా ఒకరు మృతి



**మనుబోలు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మనుబోలు మండలంలోని కొండూరు సత్రం వద్ద జాతీయ రహదారిపై నెల్లూరు నుండి గూడూరు వైపు వెళుతున్న స్కూటీ అదుపు తప్పి పడిపోగా ఒ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతులు అల్లూరు మండలం సింగిపేట కి చెందిన పునూరు రామకృష్ణారెడ్డి ( 66) గా పోలీసులు గుర్తించారు. సంఘటనా స్థలాన్ని సిఐ కృష్ణారెడ్డి , ఎస్ఐ రాకేష్ పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టరం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాల నందు గుండెపోటుకు వైద్యం



**ఉదయగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి, పరిసర ప్రాంత ప్రజలు ఈ మధ్య కాలంలో గుండెపోటుకు గురై సరైనటువంటి వైద్య సహాయం అందక ఆకస్మిక మరణానికి గురవుతున్నారు. ఉదయగిరి ప్రాంత ప్రజలందరూ తెలుసుకోవాల్సి న విషయం ఏమిటంటే ఉదయగిరి గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఈసీజీ సౌకర్యంతో పాటు గుండెపోటు వచ్చినప్పుడు అవసరమైతే వేసే ఇంజక్షన్ కూడా అందుబాటులో ఉంది. ఈ విషయం తెలియక చాలా మంది ప్రజలు దూర ప్రాంతాలకు ట్రీట్మెంట్ కోసం వెళ్తూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని అందుకని ఉదయగిరి గవర్నమెంట్ ఆసుపత్రిలో ఉన్నటువంటి ఈ సదుపాయాన్ని అందరూ ఉపయోగించుకుని సద్వినియోగం చేసుకోవాల్సి ందిగా జనవిజ్ఞాన వేదిక డివిజన్ నాయకులు దస్తగిరి అహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి కోరుతున్నారు.

## వెనుకబడిన మెట్ట ప్రాంతాలను అభివృద్ధి చేయాలి : జడ్పీటీసీ



**ఉదయగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని వెనుకబడిన వర్గాల ప్రజలను వెనుకబడిన ప్రాంతాల ప్రజలను అభివృద్ధి చేయాల్సి న, అభివృద్ధికి కృషి చేయాల్సి నజడ్పీటీసీ మోడీ రామాంజనేయులు శనివారం ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు అమానేమేయమైన పద్ధతుల ద్వారా మరింత అసమానత గురి చేస్తూ పని లేక ఆదాయం లేక ఉపాధి లేక నీరు లేక ట్రాన్స్ ఫోర్ట్ సౌకర్యాలు లేక విద్య, వైద్యం అందక చావు బతుకుల్లో కొట్టుమిట్టాడుతూ ,వారి జీవితాలను అత్యంత దురదృష్టకరమైన పరిస్థితుల్లో స్వాతంత్ర్యం వచ్చిన 76 సంవత్స రాలకు కూడా ఈ ప్రభుత్వాలకు ఒక విధాన నిర్ణయం డబ్బున్న వాడికి ఊడిగం చేస్తూ, వారికి అనుకూలంగా ప్రజల ద్వారా ఎన్నుకోబడిన ప్రభుత్వాలు అప్పులు తెచ్చి, వ్యవసాయాధారితంగా ఈ ప్రాంతంలో రైతులు వ్యవసాయ కూలీలు, చిన్నా వ్యాపారస్తులు, ఉద్యోగులు విద్యార్థులు అభివృద్ధికి కృషి చేయకుండా కేవలం అమరావతి, పోలవరం ప్రాధాన్యతని డెల్టా ప్రాంతాలకు మాత్రం బడ్జెటును మొత్తం కేటాయించి, నాలుగు దశాబ్దాల క్రింద ప్రారంభించిన వెనుకబడిన ప్రాంతాలను చిన్న చూపుగా అసలు ఈ ప్రాంత ప్రాజెక్టుకు కేటాయింపులు లేకుండా చేస్తూ భాగా అభివృద్ధి చెందిన ప్రాంతాల్ని మరింత అభివృద్ధి చేస్తూ బుల్లెట్ ట్రెన్లు, సాగునీటి ప్రాజెక్టులకు మొత్తం బడ్జెట్ కేటాయించడం దారుణమైన విషయమని, ఇది అత్యంత తీవ్రమైన వివక్షకు దారితీసి, ప్రజల్లో అసంతృప్తిని మరింతగా పెంచే వైపు ప్రాంతాల వారి విద్వేషాలు సృష్టించి ఈ ప్రాంతానికి ఏదో చేస్తున్నట్లుగా ప్రాజెక్టుల పేరుతో పేపర్ ప్రకటనలకు పరిమితమైన హడావుడి చేస్తూ అభివృద్ధి చెందిన ప్రాంతాన్ని బడ్జెట్ కేటాయింపులతో ముంచెత్తుతూ ప్రభుత్వం చేసే చర్యలనుఈ ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూ చైతన్యవంతం అవుతున్నారని అన్నారు. తమ స్వప్రయోజనాలు పరమావధిగా భావిస్తూ ఈ ప్రాంతాలను వారి ప్రజల యొక్క సమస్యలను, వెనుకబడిన వర్గాల వారిని ఆగ్రహాన్ని గురి చేస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా తక్షణం వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడం, పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్‌ను ,అలాగే సీతారాం సాగర్‌ను, సోమశిల హైలెవల్ కెనాల్‌ను పూర్తి చేయడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరువ తీసుకొని తక్షణమే బడ్జెట్ కేటాయింపులు ఈ ఫిబ్రవరి నెలలో కేటాయింపులను న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలోఆందోళనకు శ్రీకారం చూడతామని అప్పుడు ప్రజలకు ప్రభుత్వాలే సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని తెలియజేశారు.

## ఏ సమస్య వచ్చినా నేనున్నా..



**వింజమూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించుట కొరకు వింజమూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం నందు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రజాదర్బార్‌ను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన ఎనిమిది మండలాల అర్జీదారుల దగ్గర నుండి అందిన అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించి సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ అర్జీదారులందరికి భరోసా అందించారు.

## వివాహ కార్యక్రమాలకు హాజరైన కందుకూరు ఎమ్మెల్యే



**ఉలవపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలోని శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపంలో మిరియం అంజయ్య మహాలక్ష్మీ దంపతుల కుమారుడు వెంకటరమణ, లక్ష్మీ మనిషా వివాహానికి హాజరై ఉలవపాడు మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన అమరనేని వెంకటాద్రి నాయుడు కుమార్తెలోక పావని, విక్రమ్ చౌదరి వివాహం అలవారి కళ్యాణ మండపం జరగగా హాజరై ఉలవపాడు మండలం కరేడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పోలుబోయిన శ్రీనివాసులు కుమారుడు గౌతమ్, భవాని వివా హకరేడు గ్రామంలో జరగ్గా కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, అమరనేని రాములు, కొటంగారి బాలమురళి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పినాకినీ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైభవంగా సత్యనారాయణ వ్రతం



**నెల్లూరు,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త-విద్య :** పినాకినీ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని స్దానిక రంగనాయకులపేటలోని సోమిశెట్టి కళ్యాణమండపంలో సామూహిక శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలని వైభవంగా నిర్వహించారు. ఈ వేడకల్లో ముఖ్యఅతిధిగా మాజీ నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాద్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు పినాకినీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవాలకార్యక్రమాలన నిర్వహించటం తోపాటూ ఆధ్యాత్మిక కార్యక్రమాలను చపట్టడం అబినందనీయమన్నారు. బీష్మఏకాదని రోజు ఎంతో పర్వదినమని తెలిపారు. ఏడాది పొడవునా లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలు చేపడుతూ అనేక మందికి ఆసరా కల్పించటం గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో కూడా వీరి సేవలు ఇలానే కొనసాగాలని కోరారు. తోలుత ఉదయం నుంది 100మంది జంటలు స్వామి వారి వ్రతంలో కూర్చుని పూజలు చేశారు. వ్రతం అనంతరం భక్తులకు అన్న వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో పినాకినీ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు శేషాద్రి సుధీర్, కార్యదర్శి మెంటా శరత్, రీజియన్ ఛైర్మన్ లీలాధర్‌రెడ్డి, కార్యదర్శి బాల ప్రసన్నకుమార్, పేర్ల జనార్దన్‌రావు, దర్శి శరత్, ప్రోగ్రాం ఛైర్మన్ అయితా అనిల్ సాయికుమార్, శ్రీరాం సూర్యనారాయణ, సందీప్, క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో 9వ తరగతి ప్రవేశానికి పరీక్షలు



**ఉదయగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో నవోదయలో 9వ తరగతి చదివేందుకు శనివారం ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహిం చారు. పరీక్షల చీఫ్ అధికారి బాలకేశవులు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో 312 మంది విద్యార్థులకు గాను 13 రూములు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు అందుబాటులో ఉంచామన్నారు. ఎటువంటి ఘట నలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. డిపార్టుమెంట్ అధికారిగా రాజశేఖర్ వ్యవహారిస్తారన్నారు.

## ఉచిత కుట్టుశిక్షణా తరగతులను ప్రారంభించిన కావలి ఆర్డీఓ



**కావలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** కావలి పట్టణ తుఫాన్‌నగర్‌లో సంయుక్త నృత్యకళానిలయంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టుశిక్షణ తరగతులను శనివారం కావలి ఆర్డీఓ వంశీకృష్ణ ప్రారంభించారు సంయుక్తసేవాసంస్థ సం రక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు బియ్యం అందచేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వంశీకృష్ణ మాట్లాడారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా చేస్తున్న సేవలను అభినందించారు. ఈ సంస్థకు తనవంతు బాధ్యతగా సహకరిస్తానన్నారు. పేద మహిళలు కుట్టుశిక్షణ బాగా నేర్చుకోవాలన్నారు. కుటుంబాలకు అండగా నిలవాలన్నారు. ఇటువంటి శిక్షణలు ఎంతో అవసరమన్నారు. సంయుక్త సేవాసంస్థ సభ్యులందరిని ఆర్డీఓ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంస్థ నిర్వాహకురాలు గంగపట్నం లిఖిత మాట్లాడుతూ తమ సంస్థకు నెలవారీ చందాలు అందచేస్తున్న దాతల సహకారంతో ఈ ఉచిత కుట్టుతరగతుల శిక్షణను ప్రారంభించడం జరిగిందన్నారు. మూడు నెలలపాటు ఈ ఉచిత శిక్షణ తరగతులు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వివి సుబ్బారావు, డాక్టర్ పి.శివప్రసాద్, సంస్థ గౌరవసభ్యుడు బుర్లా రఘుకుమార్‌రెడ్డి, పిఐ.జాఫర్‌ఖాన్, ఎంవియన్ ప్రసాదరావు, షేక్.ఖాదర్‌బాష, గంధం ప్రసన్నాంజనేయులు, నేలటూరి శివప్రసాదరెడ్డి, కుట్టుశిక్షణ ట్రైనర్ ఆయేషా, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఆర్డీఓ వంశీకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎట్టకేలకు మాలకొండలో రెండో ఘాట్ ప్రారంభం



**వలేటివారిపాలెం ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** మాలకొండలో ఎట్టకేలకు రెండో ఘాట్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. దీంతో భక్తులుతోపాటు ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలంగా సింగిల్ ఘాట్‌రోడ్డుతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. మాలకొండలో కొండ కింద నుంచి కొండపైన స్వామివారి ఆలయ సన్నిధికి సుమారు 3.కిమీ దూరం ఉంది. గతంలో కొండపైకి రహదారి ఉండేది కాదు. తొలుత మెట్లమార్గంనే రాకపోకలు చేస్తుండేవారు. భక్తుల అవసరం దృష్ట్యా 1982లో అనాటి పరిస్దితుల దృష్ట్యా కొండపైకి అప్పటి మంత్రి స్వర్గీయ దివి కొండయ్య చౌదరి గ్రావెల్‌తో రహదారిని పార్మట్ చేశారు. ఈ రహదారి బస్సులు, లారీలు తదితర వాహనాలుకు అనువుగా లేదు. దీంతో భక్తులు మినీవాహనాలు, బైక్‌లు,ట్రాక్టర్లులో భక్తులు రాకపోకలు చేస్తుండేవారు. ఇటీవల కాలంలో స్వామిమహిమ దశదిశలా వ్యాపించింది. దీంతో భక్తుల సంఖ్యపెరిగింది. ఆర్టీసీ బస్సులను కొండపైకి నడపాల్సిందిగా ఆలయ అధికారులు కందుకూరు డిపోమేనేజర్‌కి విజ్ఞప్తిచేశారు. అయితే రోడ్డునందు దగ్గర దగ్గర మలుపు ఉండడంతో బస్సులు నడపలేమని ఆర్టీసీ చేతులెత్తేసింది. దీంతో 2012లో మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి సుమారు రూ.2కోట్లు వెచ్చించి ఆ రహదారిని తారురోడ్డుగానూ,డబల్‌రోడ్డుగానూ బలోపేతం చేయించారు. అయినా బస్సుల రాకపోకలుకు అనువుగా లేదు. ఇటీవల కాలంలో ఆలయాభివృద్ధి,సౌకర్యాల గణనీయంగా పెరిగాయి. ప్రతి శనివారం సరాసరి సుమారు 5 నుంచి 10వేల మందిదాకా భక్తులు రకరకాల వాహనాల్లో వస్తుంటారు. పలు ప్రమాదాలు చోటుచేసు కున్నాయి. అనేక మంది క్షతగాత్రులైనారు. ఈ నేపద్యంలో రెండో ఘాట్ రోడ్డు అవసరమైంది. ఈ మేరకు పలు ప్రభాతవార్త పలు సందర్భాలలో పలు కథనాలు ప్రచురించింది. అయినా గత పాలకులు ఆనాటి పరిస్దితుల దృష్ట్యా సమస్యను సమస్యగా మిగిల్చారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఈ విషయమై దృష్టిసారించారు. మాలకొండ డీసీ కె.విజయసాగర్‌బాబు,డీఈ చిడిపోతు శ్రీనివాసులు తదితరులు చర్చించారు. మంత్రి రామనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో బాగంగానే శనివారం తొలిదశలో జంగిల్ క్లియరెన్సు పనులు ప్రారంభించారు. రోడ్డు నిర్మాణానికి సుమారు రూ.15 నుంచి 20కోట్లు వెచ్చించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రుణాల దరఖాస్తు గడుదు 12వరకు పెంపు

**జలదంకి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** బిసి కార్పొరేషన్ రుణాల దరఖాస్తు ఈనెల 12వరకు పొడిగించినట్లు ఎంపిడిఒ బ్రహ్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. లబ్దిదారులనుంచి వచ్చిన వినతులను పురష్క రించుకొని అర్హులందరికి ప్రభుత్వ ఫలాలు అందజేయాలన్న లక్ష్యంలో గడువును పెంచినట్లు ఆయన పేర్కొన్నారు. కావున ఉత్సా హవంతులైన యువతీ,యువకులు దీనిని గుర్తించిఅవసరమైన పత్రాలను సిద్దంచేసుకొని సకాలంలో కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు.

## శ్రీషిర్డిసాయిబాబా సన్నిధిలో 25 వవార్షికోత్సవ మహాకుంభాభిషేక మహోత్సవం





**బుచ్చి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని గాంధీనగర్‌లోని శ్రీషిర్డిసాయిబాబా సన్నిధిలో శనివారం నుండి 25 వ వార్షికోత్సవ మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. ఉదయం కాకడ హారతి,పూలంగిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పంచామృతాభిషేకం,రుద్రాభిషేకం, గణపతిపూజ,స్వస్తివాచనం, కలశస్థాపనం, దేవతా ఆహ్వానం, జప పారాయణాలు నిర్వహించారు.మధ్యాహ్న హారతి,తీర్థప్రసాద వితరణ, సంధ్యహారతి, మృత్సంగ్రహణం, అంకురారోపణం,అగ్నిప్రతిష్ట,దీక్షహోమం,వేదస్వస్తివచనం జరిగాయి,రాత్రికి పల్లకీసేవ ఉత్సవం వేడుకగా నిర్వహించారు. రాత్రికి సాయిభక్తి బృందం వారిచే భజన కార్యక్రమాలు,శేజ్ హారతి,ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయకర్తలుగా బలభద్రమల్లికార్జున వరప్రసాద్, వెంకట సురేఖ, కుమారుడు యాచేంద్ర,కుమార్తె రోహిత, తల్లి లక్ష్మీదేవి వ్యవహరించారు.భక్తులు పెద్దఎత్తున స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## చీటింగ్ కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు

### సంగం ఎస్ఐ రాజేష్‌ని,సిబ్బందిని అభినందించిన సిఐ



**సంగం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** నకిలీ బంగారు కుదవపెట్టి లక్షా 20 వేలు నగదు తీసుకొని వెళ్ళిన ఇద్దరు చీటింగ్ వ్యక్తులను సంగం పోలీసులు పట్టుకున్నట్లు సంగం సిఐ వేమారెడ్డి తెలిపారు.శనివారం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు సంగంలోని ఆగ్మాన్ట్‌ఫైనాన్స్ కంపెనీలో ఈనెల 6 వ తేదిన ఇద్దరు వ్యక్తులు నకిలీ బంగారు కుదవపెట్టి లక్షా 20 వేల నగదు తీసుకొని వెళ్లారు. ఆగ్మాన్ట్ ఫైనాన్స్ కంపెనీ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని అన్నారు. నెల్లూరుకి చెందిన వెంకటేశ్వర్లు, అజయ్‌కుమార్ అనే ముద్దాయిలను ఈ చీటింగ్ కేసులో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. ముద్దాయిల నుండి 30 వేల రూపాయాలు నగదు రికవరీ చేయడం జరిగిందని చెప్పారు. ముద్దాయిలో ఇద్దరు పలు ప్రాంతాలలో ఇలాంటి నేరాలకు పాలుపడ్డారని సిఐ తెలిపారు. కుదువ వ్యాపారస్తులు ఇటువంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐ సూచించారు. ముద్దాయిల్ని సంగం ఓల్ట్ చెక్ పోస్టు వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. ముద్దాయిల్ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన ఎస్ఐ రాజేష్,కానిస్టేబుల్ పుల్లయ్యను సిఐ అభినందించారు.

## మంత్రుల కార్యక్రమాలకు ఏర్పాట్లు పూర్తి : ఆర్‌డిఒ పావని



**ఆత్మకూరు,ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలో ఆదివారం నిర్వహించనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్స వాలు ,శంఖుస్థాపనల కార్యరకమాలకు మంత్రులు, ముఖ్యనేతలు రానున్న దృష్ట్యా అన్ని ప్రాంతాల కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు పూర్తిచేశామని ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని తెలిపారు. ఆదివారం కార్యక్రమాలను నిర వ్వహించనున్న అన్ని ప్రాంతాల్లో అధికారులతో కలిసి శనివారం ఆర్‌డిఒ పరిశీలించారు. మంత్రుల రాకపోకలు నిర్వహించే ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాట్లను స్థానిక సిఐ గంగాధర్‌ను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన కార్యక్రమాల పర్యవేక్షణకు ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు. అన్ని శాఖల అధికారుల పర్యవేక్షణతో ఆదివారం కార్యక్రమాలు పూర్తిస్థాయిలో సజావుగా నిర్వహిస్తామని ఆర్‌డిఒ తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐ గంగాధర్, ఎస్ఐ రాజేష్, మున్సిపల్‌కమీషనర్ గంగాప్రసాద్, స్థానిక టిడిపి నాయకులు , అధికారులు పాల్గొన్నారు.

## స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**వలేటివారిపాలెం ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** శనివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాలకొండ విచ్చేశారు.స్వామివారికి ఎమ్మెల్యేచే ఆలయ పూజారులు గౌరీ,నరసింహా చార్యులు ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆయన ఆలయప్రాంగణంలో భకు లకు అందుతున్న సేవలు గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు.ఆలయ అధికారి కె.వి జయసాగర్ బాబుతో ఆలయ అభివృద్ధిపై చరి్చం చారు. భక్తులకు మెరుగైనసేవలు అందించాలని సూచించారు.టోల్‌గేట్ ఫీజులు వసూ లు గురించి నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సాగర్ బా బు,ఎస్పైలు కె.ఎం నాయదు, కందుకూరు రూరల్ ఏఎస్పై కె.శ్రీనివాసరావు తెదేపా నేతలు మాదాల లక్ష్మినరసింహం, హర్షతోపాటు వివిద గ్రామాలనుంచి కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

## వైభవంగా భీష్మ ఏకాదశి



**కోవూరు,ఫిబ్రవరి 8ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో మాగశుద్ధ ఏకాదశి, భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేకం, పంచామృతాభిషేకం కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులచే సామూహిక లక్ష తులసీ పూజ కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి దర్గయ్య, కోదండరామ స్వామి దేవస్థాన పున: నిర్మాణ దాత కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, రుత్వికులు నాగరాజాచార్యులు, రాఘవాచార్యులు, నాగేశ్వరరావు స్వామి, తదితరులు ఉన్నారు. భారీ స్థాయిలో అన్నదానం శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా నిర్వహించిన సామూహిక లక్ష తులసీ పూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు భక్త బృందం వారిచే భారీస్థాయిలో అన్నప్రసాద వినియోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు హరినామ స్మరాన్ని భక్తిశ్రద్ధలతో పటించారు.





## కోటి అరవైలక్షలతో సిమెంటురోడ్డు నిర్మాణానికి కలెక్టర్ శంకుస్థాపన



**కావలి, ఫిబ్రవరి8 ప్రభాతవార్త** కావలి పట్టణం కొత్తశివాలయం నుంచి ఇందిరమ్మకాలనీవరకు కోటి అరవైలక్షలతో సిమెంటురోడ్డు నిర్మాణానికి శనివారం జిల్లా కలెక్టర్ ఆనంద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసు లురెడ్డిలు పాల్గొని టెంకాయలుకొట్టి పూజలు చేశారు. ఈ రోడ్డు పూర్తిఅయితే ఈ ప్రాంతవాసులకు ఎంతో హాయిగా ఉంటుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీఓ వంశీకృష్ణ, మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి సుజాత, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ ఓ.ప్రిజిత, టిడిపి పట్టణ అద్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతి బాబురావు, టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖన్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు, లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, తిరివీధి ప్రసాద్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ పోతుగంటి అలేఖ్య, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, టిడిపి, బిజెపి, జనసేన నేతలు, నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి జంప్‌రోప్ పోటీలకు ఈస్ట్‌ఉడ్ స్కూల్ విద్యార్థులు



**కలిగిరి, పిబ్రవరి8, ప్రభాతవార్త;** కలిగిరి మండలం బొమ్మరాజుచెరువుకు చెందిన ఈస్ట్‌ఉడ్‌స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి జంప్‌రోప్‌పోటీలలో విజయం సాదించి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు సిద్ధమవ్వగా ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ విద్యార్థులకు ఆల్‌దిబెస్ట్ చెప్పారు. ఈస్ట్‌ఉడ్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపిన వివరాలమేరకు తమ పాఠశాలలో చదువుతున్నవిద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగిన జంప్‌రోప్ పోటీలలో విజయం సాధించారన్నారు. అనంతరం ఫిబ్రవరి 13,14,15 తేదీలలో మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు బయలు దేరడం జరిగిందన్నారు. ఈ విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ శనివారం స్కూల్‌విద్యార్థులను ఆశీర్వదించి వారికి ఆల్‌దిబెస్ట్‌తెలియ జేయడం తమపాఠశాలకు ఎంతో ఘర్వకారణ మన్నారు.ఈ సందర్భంగా పాఠశాల తరపున ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలోవైస్ ప్రిన్స్‌పాల్‌తోపాటు ఉపాధ్యాయులు కోటిరెడ్డి,పిఇటి హుస్సేన్,, ప్రతాప్, హిమబిందు, పాల్గొన్నారు.

## ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌ను తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే



**ఉలవపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వ రరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాస్టల్లో సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందే విధంగా చూడాలని హాస్టల్ వార్డెన్‌కు సూచించారు. హాస్టల్లో ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థులు ఎప్పు డైనా తనను ఫోన్లో ఫిర్యాదు చేయవచ్చని వారికి తన యొక్క మొబైల్ నెంబరును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లో విజయంపై బీజేపీ శ్రేణుల విజయోత్సవ వేడుకలు



**నెల్లూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో 27 ఏళ్ల తర్వాత ఘన విజయం సాధించడంతో శనివారం నగరంలోని రామ్మూర్తి నగర్‌లో ఉన్న భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో బీజేపీ నాయకులు ఘనంగా విజయోత్సవ వేడుక నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఆంజనేయరెడ్డి, రాష్ట్ర సెల్ ఇన్‌ఛార్జీ పుట్టేటి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ ప్రభుత్వ అవినీతికి గట్టి బుద్ది చెప్పారని, మోడీ నాయకత్వాన్ని కోరుకుంటూ స్పష్టమైన తీర్పు ఇచ్చారని చెప్పారు. కేజ్రీవాల్ పాలనలో విఫలమైన పలు సమస్యలు, ముఖ్యంగా పొల్యూషన్ సమస్య, ప్రజల ఆగ్రహానికి కారణమయ్యాయని అన్నారు. ఢిల్లీ ప్రజలు అవినీతికి గట్టి సమాధానం ఇచ్చి, అభివృద్దిని పట్టం పట్టే దిశగా బీజేపీకి భారీ మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎక్కడ అభివృద్ది ఉంటుదో, అక్కడ ప్రజలు మద్దతిస్తారని చెప్పినట్లుగానే ఎన్డీఏ పాలనలోకి ఢిల్లీ చేరిందని తెలిపారు. భారతదేశ రాజధాని ఢిల్లీ మోడీ నేతృత్వంలో మరింత అభివృద్ధి చెంది ప్రపంచంలోనే ఓ ప్రగతిశీల రాజధానిగా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశ్యాప్తంగా మోడీ 3.0 గెలుపు ఖాయం. ప్రజల ఆశీర్వాదంతో బీజేపీ అన్ని రాష్ట్రాల్లోనూ విజయ తీరాలకు చేరుకుంటోందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ ట్రాఫిక్ సహా పలు సమస్యలకు బీజేపీ అధికారం చేపట్టి పరిష్కారం చూపుతుందని, ఢిల్లీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగడ్డం విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహనాయుడు, ఎస్సీ పెంచలయ్య, జిల్లా కార్యదర్శులు పరుశురాం, చిలకా ప్రవీణ్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, కుప్పా ప్రసన్న, మండల అధ్యక్షులు మింగ కిరణ్ మదన్, సుధీర్, గుంజి శ్రీనివాసులు, ఓబీసీ మోర్చ జోనల్ ఇన్‌ఛార్జీ ముక్కు రాధాకృష్ణ గౌడ్, హర్షవర్ధన్ రాములు, గంటా విజయశ్రీ, సత్యనారాయణ, లెక్కల రాజశేఖర్‌రెడ్డి, ముని సురేష్, చిలకపాడు శ్రీనివాసులు, సుబ్బారావు, కిరణ్, నారాయణ, అవినాష్ నాయుడు, రాధాకృష్ణారెడ్డి, ప్రదీప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్యాకాపరమేశ్వరి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం



**నెల్లూరు,ఫిబ్రవరి8 ప్రభాతవార్త-విద్య** శనివారము భీష్మ ఏకాదశి శుభ సందర్భముగా శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు సామూహిక సత్యనారాయణ వ్రతములు 216 మంది దంపతులచే వ్రత కార్యక్రమము,పూజా కార్యక్రమము, నిర్వహించడం జరిగినది ఈ వ్రత కార్యక్రమానికి పూజా సామాన్లు, అన్న ప్రసాదములు ఉచితముగా భకులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ శ్రీ కోట గురు బ్రహ్మంగారుగారు, దేవస్థానం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ శేగు షణ్ముఖరావు గారు ,సెక్రటరీ నిచ్చెన మెట్ల చిరంజీవి ,ట్రెజరర్ ఓమ్మెనజనార్ధనరావు, దేవస్థానము కమిటీ నెంబర్లు, దేవ స్థానం ప్రధాన అర్చకులు శివయ్య స్వామి గారు, తవ్వ బలరాం గారు తదితర పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..



## ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయం

### - కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** నియోజకవర్గ పరిధిలో 28వ రోజు గడప గడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం దొంతాలి గ్రామంలో ప్రారంభమైంది. గ్రా మంలో ప్రజలు ప్రజలు ఆయనకి బ్ర హ్మరథం పట్టారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసు కుంటూ ముందుకు సాగుతున్న గడప గడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తిరి గారు. ఈ సందర్భంగా స్థానికులకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తే ప్రజల వాస్తవిక సమస్యలు తెలుస్తాయని రూ రల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్ఫూర్తితో గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించమన్నారు. ముచ్చటగా మూడోసారి రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డికి భారీ మెజార్టీ ఇచ్చిన రూరల్ ప్రజలకు రుణపడి పద్దామని తెలిపారు. నియోజకవర్గంలో కక్షలు వేధింపులను పక్కనపెట్టి అందర్నీ కలుపుకొని రాష్ట్రంలోనే నెల్లూరు రూరల్ అభివృద్ధికి రోల్ మోడల్ గా చూపిస్తామని తెలిపారు.

## శత్రువులతో శభాష్ అనిపించుకున్న జాకీర్ హుస్సేన్



**నెల్లూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త-వైద్యం** తన రాజకీయ శత్రువు అయిన మహమ్మద్ జిన్నాతో కూ డా శభాష్ అనిపించుకున్న మహోన్నత వ్యక్తి జాకీర్ హుస్సేన్ అని నెల్లూరు అర్బన్ దవలప్మెంట్ అథారిటి చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసు లురెడ్డి కొనియాడారు. శనివారం నగర నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వరపురంలో ఉన్న జాకీర్ హుస్సేన్ విగ్రహానికి శ్రీనివాసులురెడ్డి పూలమాల వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపుతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దేశానికి ఉప రాష్ట్రపతిగా సేవలందించిన మహనీయులు జాకీర్ హుస్సేన్ అని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బ్రిటీష్ వారితో పోరా టానికి మహాత్మాగాంధీతో చేతులు కలిపారని గుర్తు చేశారు. భారతదేశంలో విద్యాభ్యుదయానికి శ్రమించారని కొనియాడారన్నారు. తన రాజకీయ ప్రత్యర్థియైన మహ్మద్ అలీజిన్నా చేత కూడా శభాష్ అనిపించుకున్నారని, అలాంటి మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాధ్యత అని కోటంరెడ్డి అన్నారు.ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా సేవలందించి కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డుతో సత్కరించిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జీ జహీర్, నెల్లూరు నగర కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు జమీర్, నగర మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, 53వ డివిజన్ ఇన్‌ఛార్జీ సుధీర్, 53వ డివిజన్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, 54వ డివిజన్ అధ్యక్షులు షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే



**కోవూరు,ఫిబ్రవరి 8ప్రభాతవార్త** : ప్రభుత్వం ఆరోగ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. కోవూరు మండలం పాటూరు గ్రామంలో శనివారం 20 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను, 24 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని , 8 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డు నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి పెద్ద పీట వేసిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వైద్యులు కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అదేవిధంగా ఈ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర అందించేలా రెవెన్యూ , వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

**- ఎంపీ వేమిరెడ్డి చొరవ** పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి చొరవతో 76 లక్షల ఆర్థిక ప్యాకేజీతో పాటూరు గ్రామంలో మినీ చేనేత క్లస్టర్ సాధించడం జరిగిందన్నారు. దీని వలన గుమ్మలదిబ్బ, పాటూరు, కోవూరు గ్రామంలోని నేతన్నలకు చేనేత మినీ క్లస్టర్ ద్వారా ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందన్నారు. ముఖ్యంగా కోవూరు నియోజకవర్గ పరిధిలో చేపలకు మేతగా వినియోగించే చికెన్ వేస్ట్ తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్, రెవెన్యూ అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. అదేవిధంగా ఎన్నికల వరకే రాజకీయాలు అని అనంతరం రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలని అధికారులకు , స్థానిక ప్రజా ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత, పంచాయతీరాజ్ డీఈ మోహన్‌రావు, ఏఈలు పరమేశ్వరలింగం, మాధవయ్య, చైతన్య, గిరి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, తహసీల్దార్ , నిర్మలానందబాబా, డాక్టర్ ఇర్ఫాన్, పార్టీ సీనియర్ నాయకులు బాలరవి, సుధాకర్, పెంచలయ్య, రవీంద్రరెడ్డి, వంశీధర్‌రెడ్డి, శేషయ్య, సుబ్బానాయుడు, శ్రీనివాసులు, గాదిరాజు అశోక్‌కుమార్, జహంగీర్, మసూద్, అశోక్‌రెడ్డి, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## "ఐ లవ్ కావలి" సెల్ఫీపాయింట్ వద్ద కలెక్టర్‌తో ఎమ్మెల్యే సెల్ఫీఫోటో



**కావలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** కావలి మాగుంటపార్వతమ్మ ట్రంకు రోడ్డులో ఎంతో ప్రతిష్ఠాకరంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి రూపొందించిన "ఐ లవ్ కావలి" సెల్ఫీ పాయింట్ వద్ద ఎమ్మెల్యే దగు మాటతో కలిసి కలెక్టర్ ఆనంద్ సెల్ఫీ ఫోటో దిగారు. శనివారం జిల్లా కలెక్టర్‌తో సెల్ఫీపాయింట్‌వద్దకు వచ్చారు. కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు. దుశ్శాలువాతో సత్కరించి పూలబొకే అందచేశారు. సెల్ఫీపాయింట్‌లో వందడుగుల జాతీయజెండావద్ద కలెక్టర్‌తో ఎమ్మెల్యే సెల్ఫీఫోటో దిగారు. జిల్లా కలెక్టర్ మాట్లాడారు. కావలి సెల్ఫీపాయింట్‌ను చాలా గొప్పగా తీర్చిదిద్దారని ఎమ్మెల్యే దగుమాటిని కొనియాడారు. ఈ సెల్ఫీ పాయింట్ ఎంతో అందంగా కూడా ఉందని కలెక్టర్ కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వంశీకృష్ణ, మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్





**కావలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** కావలి పట్టణ వెంగళరావునగర్‌లో కోటిరూపా యలతో నిర్మించిన పట్టణ ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె.ఆనంద్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పాల్గొన్నారు. ఈ ఆరోగ్యకేంద్రంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఆరోగ్యసిబ్బంది, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.